

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | డిసెంబర్ 03 2023 | www.navatelangana.com

- బరిలో రంగారెడ్డి జిల్లాలో 209, వికారాబాద్ 61 మంది అభ్యర్థులు
- ఈవీఎంలల్లో అభ్యర్థుల భవితవ్యం
- రంగారెడ్డి జిల్లాలో 4, వికారాబాద్‌లో ఒకటి కౌంటింగ్ కేంద్రాలు
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 23, చేవెళ్లలో అతితక్కువ 19 రౌండ్లకే ఫలితాలు
- రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 28, అత్యల్పంగా 12 టెబుల్స్
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, అనంతరం ఈవీఎంలు ప్రారంభం
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- భారీ బందోబస్తు ఏర్పాటు
- ఫలితాలపై అభ్యర్థుల్లో ఆందోళన
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..
- నేటితో ఉత్కంఠకు తెర.. ముగియనున్న ఎన్నికల పర్వం

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపునకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని 12 నియోజకవర్గాల కౌంటింగ్ లెక్కించేందుకు మొత్తం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లాలో 4, వికారాబాద్ ఒకటి కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 209, వికారాబాద్ జిల్లాలో 61 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరి భవితవ్యం ఈవీఎంలల్లో దాగి ఉంది. ఓట్ల లెక్కింపు 8గంటలకు ప్రారంభం అవుతుంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయనున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫలితాలపై అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇన్నాళ్ల ఉత్కంఠకు నేటితో తెర పడనుంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

జడ్జిమెంట్ డే..

కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



ఇబ్రహీంపట్నం సీవీఆర్ కాలేజీలో సిబ్బందికి సూచనలు చేస్తున్న సీపీ



గండిపేట మండలంలోని లార్డ్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం



రంగారెడ్డి జిల్లాలోని 8 నియోజకవర్గాలను 166 టేబుల్స్‌పై ఈవీఎం, 51 టెబుల్స్ పై పోస్టల్ బ్యాలెట్, వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాలను 56 టెబుల్స్‌పై ఈవీఎం, 13 టెబుల్స్‌పై పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కౌటింగ్ మొత్తం సీసీ కెమెరాలతో పాటు పోలీసు బందోబస్తు మధ్యలోనే జరగనుంది. కౌటింగ్ కేంద్రాల వద్ద 144 అమలులో ఉంది. కౌంటింగ్ ఏర్పాట్లను ఇరు జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు పరిశీలించారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.

2లో...

ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి



- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపుకు యంత్రాంగం సిద్ధమైంది. తాండూరు, పరిగి, వికారాబాద్, కోడంగల్ నాలుగు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఒకేసారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే పరిగి మార్కెట్ కమిటిలోని గోదాంలోకి ఈవీఎం, వీవీ ప్యాట్‌లను తరలించారు. అక్కడే ఓట్ల లెక్కింపు చేపట్టాలని నిర్ణయించారు. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరిగిలో 1,98,986 సాధారణ ఓట్లు, 2821 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. తాండూరులో 1,73,754 సాధారణ ఓట్లు, 1500 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయి, కొడంగల్‌లో 1,93,940 సాధారణ ఓట్లు పోలు కాగా

మిగతా 2లో...

ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఉద్రిక్తత

- ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్ తొలగించారని కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన
- ఆర్డీవో ఛాంబర్‌ను ఆధీనంలో తీసుకున్న వైనం
- పరిస్థితి చేయి దాటడంతో ఆందోళన కారులపై పోలీసుల లాఠీఛార్జీ
- ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భారతీ హెూళికేరి
- ఘటనపై ఆరా





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను తొలగించారని

మిగతా 2లో...

ఆర్డీఓ కుర్చీలో కాంగ్రెస్ నేత

పోస్టల్ బ్యాలెట్ ఓపెన్ చేశారన్న అనుమానంతో ఆర్డీఓ కార్యాలయంలో ఆం దోళనకు దిగిన కాంగ్రెస్ శ్రేణులు ఒక్క అడుగు ముందుకు వేసి ప్రోటోకాల్ తప్పారు. ఆర్డీ ఓ ఛాంబర్‌ను ఆ పార్టీ శ్రేణులు ముట్టడించగా, ఇబ్రహీంపట్నంకు చెందిన సబ్బురు పాండు అనే నాయకుడు ఏకంగా ఆర్డీఓ కుర్చీలో కూర్చున్నారు. తీరిగ్గా కూర్చున్న అతన్ని పక్కనే ఉన్న ఆ పార్టీ నాయకులు లేవాలని సూచించారు. ఏమౌ తుందనీ అంటూనే కుర్చీలో నుంచి లేచారు.



ఆచార్య 'దార్ల'కు తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం సాహిత్య పురస్కారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సాహిత్యంలో విశేషమైన సేవలు అందిస్తున్న హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుకు తమిళ సాంస్కృతిక పరిశోధన కేంద్రం, పాలక్కడ్ వారు శనివారం కడప, యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉత్తమ సాహితీవేత్త పురస్కారంతో సత్కరించారు. కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం, తమిళ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ పల్లక్కాడ్, డీఏవీ కళాశాల, అజ్మీర్ సహకారంతో 'వనవిల్ కె.రవి రచనల్లో భిన్న దృక్పథాలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం జరిగింది. ఈ సమాపనోత్సవంలో రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, ప్రసిద్ధ తమిళ కవి, న్యాయవాది వనవిల్ కె.రవి, రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ, హిందీశాఖాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.లక్ష్మీ అయ్యర్, ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు డైరెక్టర్ ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్నిచ్చి సత్కరించారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుతో పాటు వివిధ రంగాల్లో కృషి చేసిన యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, డా.ఉప్పలధడియం వెంకటేశ్వర,డా. జిల్లెల్ల బాలాజీలను పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జి. పార్వతి, ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య పి.రమాదేవి, ఆచార్య వినోదిని, ఆచార్య పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీహెచ్ఈఎల్ టౌన్ షిప్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖ డిప్యూటీ పారామెడికల్ విశ్రాంత అధికారి కే. నాగభూషణం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖిత్ అంజూమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగభూషణం మాట్లాడుతూ ప్రపంచంలో కొన్ని రకాల వ్యాధులు, వైరస్‌లకు ఎన్నో ఏండ్ల నుంచి మందులను కనిపెట్టలేకపోతున్నామన్నారు. 1980లో హెచ్ఐవీ, ఎయిడ్స్ వైరస్‌ను గుర్తించినప్పటికీ నేటి వరకు ఈ వైరస్ శాశ్వత నివారణకు మందును కనిపెట్టలేక పోతున్నమన్నారు. కానీ కొన్ని రకాల మందులతో ఈ వ్యాధిని కంట్రోల్ చేయగలుగుతున్నామని తెలిపారు. ఈ వ్యాధి బారిన పడ్డవారు మందులు వాడటం ద్వారా పదేండ్లు బతుకుతారని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ హ్యూమన్ ఇమ్మినో డిఫిషియన్సీ వైరస్ నుండి తప్పించుకో వచ్చుని అన్నారు. ఏయిడ్స్ వ్యాధి బారిన పడి ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల మంది మరణిస్తున్నారని చెప్పారు. దీంతో ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం, కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు 1988 డిసెంబర్ 1వ తేదీన ఒక నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరపు నినాదం 'గుర్తుంచుకోండి-కట్టుబడి ఉండండి'. ఈ ఎయిడ్స్ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఫ ర్హాత్, డాక్టర్ మోహన్, డాక్టర్ జ్యోతిర్మయి, అలాగే ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, జనార్ధన్, బాలన్న, జిల్ మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగదీశ్వర్‌గౌడ్ గెలుపు ఖాయం

● కాంగ్రెస్ నేత రమేష్ కుమార్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లగండ్ల రమేష్ కుమార్ తెలిపాడు. శనివారం ఆయన మాట్లాడారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల ఆగడాలకు, అవినీతికి చరమ గీతం పాడనున్నారని పేర్కొన్నారు. మచ్చ లేని నాయకుడు, మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచి ప్రజలకు సేవ చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్ ఎమ్మెల్యే గాను గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడనే విశ్వాసం ప్రజల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందేవిధంగా చేస్తాడని, నమ్మి ప్రజలు ఓట్లు వేశారని తెలిపారు.

జడ్జిమెంట్ డే..

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లాలో 1085 మంది, వికారాబాద్ జిల్లాలో 426 మంది చొప్పున సిబ్బంది లెక్కింపు ప్రక్రియలో పాల్గొంటారని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఇందులో కౌటింగ్ సూపర్‌వైజర్లు, కౌటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్స్ స్థాయి ఉద్యోగులు కౌటింగ్ కేంద్రాల్లో ఉండనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ బోంగ్లూర్, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీ హిమాయత్‌నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు గచ్చిబౌలి స్టేడియం, ఎల్బీనగర్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో వికారాబాద్ జిల్లాలోని పరిగి, తాండూర్, కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిగిలోని మార్కెట్ యార్డ్ గోదాంలో జరగనున్నాయి.

నాలుగు నియోజకవర్గాల ఓట్లు రెండు హాల్స్‌లో లెక్కింపు...

సాధరణంగా ప్రతి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఒకే హాల్లో జరుగుతుంది. కానీ మహేశ్వరం, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు రెండు హాల్స్‌లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఒక నియోజకవర్గం ఓట్లు రెండు గదులల్లో నిర్వహించడంపై పలు పార్టీల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఈ నియోజకవర్గాల్లో ఓటర్లు అత్యధికంగా ఉండటంతో 28 టెబుల్స్ ఏర్పాటు చేశారు. ఈ టెబుల్స్ ఒకే హాల్‌లో ఏర్పాటు చేయడం కుదరకపోవడంతో రెండు హాల్స్ ఏర్పాటు చేసినట్టు అధికారులు వివరించారు.

ఓట్ల లెక్కింపు...

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఓట్ల లెక్కింపును ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోని మొదటి అంతస్థులోని 218లో ఈవీఎం, 203లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.

- మహేశ్వరం నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని 101, 102 ఈవీఎం, 111,112లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- ఎల్బీనగర్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సరూర్‌నగర్ మండలంలోని ఇండోర్ స్టేడియంలోని హాల్ నెంబర్ 1,2లల్లో ఈవీఎం, హాల్ నెంబర్ 3లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించి లెక్కింపు గండీపేట మండలం హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలోని నాలుగోవ అంతస్థులో హాల్ నెంబర్ 1, 2లో ఈవీఎంలు, 20లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు గచ్చిబౌలిలోని జీఎంసీ బలయోగి ఇండోర్ స్టేడియంలో హాల్ నెంబర్ 2,3లలో ఈవీఎంలు, హాల్ నెంబర్ 1లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- చేవెళ్ల నియోజకవర్గం ఓట్ల లెక్కింపు గండిపేట్ మండలం హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలోని మూడోవ అంతస్థులో హాల్ నెంబర్ 723, 724, 725 ఈవీఎం, హాల్ నెంబర్ 739లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- కల్వకుర్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఇబ్రహీంపట్నం మండలం మంగల్‌పల్లిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండవ అంతస్థులో హాల్ నెంబర్ 319 ఈవీఎం, హాల్ నెంబర్ 317లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- షాద్‌నగర్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గండిపేట్ మండలం హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలోని రెండోవ అంస్థులోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఈవీఎం, హాల్ నెంబర్ 216లో పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తారు.
- వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్నారు.

నియోజకవర్గాల వారీగా రౌండ్స్

నియోజకవర్గం	పోలింగ్ స్టేషన్స్	టెబుల్స్	రౌండ్స్
ఇబ్రహీంపట్నం	343	14	25
ఎల్బీనగర్	573	28	20
మహేశ్వరం	542	28	20
రాజేంద్రనగర్	542	28	20
శేరిలింగంపల్లి	638	28	23
చేవెళ్ల	298	14	22
కల్వకుర్తి	262	14	19
షాద్‌నగర్	255	12	22
పరిగి	305	14	22
వికారాబాద్	284	14	21
తాండూర్	269	14	20
కొడంగల్	275	14	20

ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

1165 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గంలో 1,72,486 సాధారాణ ఓట్లు, 1810 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయి. పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా 305 పోలింగ్ కేంద్రాలకు సంబం ధించి 14 టేబుళ్లలో 22 రౌండ్లలో కౌటింగ్ నిర్వహించనున్నారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా 269 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్లలో 20 రౌండ్ల ద్వారా కౌంటింగ్ జరపనున్నారు. కొడంగల్ నియో జకవర్గ వ్యాప్తంగా 275 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్లలో 20 రౌండ్లలలో కౌం టింగ్ జరగనుంది. వికారాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 284 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్లలో 21 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది.

కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం

పరిగిలోని మార్కెట్ కమిటీ గోదాంలో ఆదివారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రా రంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సందర్శించి కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కౌంటింగ్ అధికారులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పని చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో సూపర్వై జర్ల పాత్ర చాలా కీలకమని పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం 5 గంటల వరకే గుర్తింపు కార్డుతో సహా కౌంటింగ్ హాల్లో ఉండాలని తెలి పారు. కలెక్టర్‌తో పాటు కౌంటింగ్ పరిశీలకులు స్నేహ హిందూరావు పాటిల్, సాధన పరిశీలకులు పి.ఆకాష్, రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ లింగ్యా నాయక్, శ్రీనివాసరావు విజయ కుమారిలతో పాటు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, డీఎస్‌హెచ్ఓ చక్రపాణి, డీవైఎస్ఓ హనుమంతరావు, డీటీడీఓ కోటాజి, పరిశ్రమ శాఖ అధికారి వినయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు, స్వతంత్ర అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్ తొలగించారని శనివారం రాత్రి వారు నిరసన చేప ట్టారు. స్ట్రాంగ్ రూంలో ఉండాల్సిన పోస్టల్ బ్యాలెట్లు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యక్షం కావడంతో కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థి ఏజెంట్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోస్టల్ బ్యాలెట్ బాక్స్ సీల్ తొలగించి ఉండటం, అందులో ఉన్న బ్యాలెట్లు లేకపోవడంపై రిటర్నింగ్ అధికారిని నిలదీశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించి 3,057 పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి. వీటికి సంబంధించిన ఆరు బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లో ఉండాలి. కానీ, ఆరు బాక్సులు ఆర్డీవో కార్యాలయంలో ఉండటంపై కాంగ్రెస్ నేతలు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తీరును వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు.

భారీ స్థాయిలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



పోస్టల్ బ్యాలెట్ ఓపెన్ చేసి ఉండడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రానికి గురయ్యారు. ఈ విషయం ఒక్కసారిగా దవాణంలా వ్యాపించడంతో వందలాది మంది ఆర్డీఓ కార్యాలయానికి తరలిం చారు. ఆర్డీవో చాంబర్లను ముట్టడించారు. వారిని అదుపు చేయడం పోలీసుల తరం కాలేకపోయింది. నేరుగా ఆర్డీఓ ఛాంబర్‌ను తన ఆధీనంలోకి తీసుకొని ఆందోళన చేపట్టారు. అధికార పార్టీతో కుమ్మకై ఆర్డీఓ అనంత రెడ్డి పోస్టల్ బ్యాలెట్లను మార్పిడి చేశారని ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్ బాక్సులు 30వ తేదీ లోపే కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్‌కి చేరాల్సి ఉంటే ఎందుకు ఆర్డీవో కార్యాలయంలో పెట్టుకున్నారని విమర్శలు చేశారు. మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ కేఎస్‌రావు ఆధ్వర్యంలో ఆందోళనకారులను సముదాయించారు. ఇటు ఆర్డీఓ అనంతరెడ్డి, అటు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డితో చర్చలు జరిపారు. శాంతించాలని ఫోన్‌లో కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. దాంతో కార్యకర్తలు ఆర్డీఓ ఛాంబర్‌ను వదిలి బయటకు వెళ్లారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.

ఆందోళనకారులపై పోలీసుల లాఠీఛార్జీ

పరిస్థితి అదుపులోకి రాకపోవడంలో పోలీసులు ఆందోళనల కారులపై లాఠీలు ఝూలిపించారు. దొరికిన వారిని దొరికినట్టే చితకబాదారు. నాగార్జున సాగర్ జాతీయ రహదారిపైకి పరుగులు పెట్టించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ భారతీ హెూలికేరి ఘటనా స్థలానికి వచ్చారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం బరిలో నిలిచిన ఎమ్మెల్యేలు ఒకరు ఒకరు ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. కలెక్టర్‌తో వారు చర్చించారు.

కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలు

ఆందోళన కారులు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు ఒక్కసారిగా కాంగ్రెస్ శ్రేణులను నెట్టి వేశారు. దాంతో ఇబ్రహీం పట్నంకు చెందిన శ్రీనివాస్ అనే కార్యకర్త కిందపడిపోవడంతో తన కుడి చేయి విరిగిపోయింది. అతన్ని వెంటనే పార్టీ నాయకులు ఆస్పత్రికి తరలించారు.



తండ్రి జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం

- రూ.4 లక్షలతో పామెన గ్రామానికి వైకుంఠ రథం అందజేసిన మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామంలో మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు మాణిక్య రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠ రథాన్ని శనివారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని నాలుగు లక్షల రూపాయలతో వైకుంఠ రథాన్ని గ్రామ ప్రజలకు అందజేశానన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాణ కోసం ఈ వైకుఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన గ్రామానికి తన వంతుగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గోపాల్ రెడ్డి హామీనిచ్చారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నేడే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఆదివారం ఉదయం 8 గంటల నుంచి అసెంబ్లీకి జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం అవుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్‌లోని లార్డ్స్ ఇంజినీర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. పోలీసుల బందోబస్తు మధ్యన కౌంటింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం

నవతెలంగాణ-శంషాబాద్



వృద్ధుడు అదృశ్యమైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మదనపల్లి పాత తండాకు చెందిన లవ్డియ తువురయ్య (60). ఇతను అక్టోబర్ 10వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లాడు. గతంలో కూడా ఇతను ఇంట్లో చెప్పకుండా నెల రోజులు బయట పని చేసుకుని తిరిగి వచ్చే వాడు. ఇదే విధంగా ఇంటికి వస్తాడని భావించిన కుటుంబ సభ్యులు రెండు నెలలు గడిచినా ఇంటికి రాకపోవడంతో ఆందోళన గురయ్యారు. తండ్రి కనిపించడం లేదని చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ దొరకలేదు.. ఆయన కొడుకు శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **BINGI SAI SRINIVAS GOUD, S/O.** Bingi Shiv Shankar Goud (Old Name) R/o. Flot No. 202, ANR Kudaravalli Mansion Road No.1, Arunodaya Nagar Colony, Nagole. Ranga Reddy Dist.-68. I have changed my name is known as **SAI SRINIVAS GOUD BINGI, S/o. BINGI SHIV SHANKAR GOUD** (New Name) for all Purposes.

IN THE COURT OF THE M.A.C.T.CUM DIST.JUDGE AT NARAYANPET
M.V.O.P.No. 22 of 2022

Between:
Bijjaram Krishnamma & others ...**Petitioners**
A N D
Abdul Razak,and others ...**Respondents**

To,
1) Abdul Razak,S/o,Abdul Jalil,aged 55 years,occ:Driver of Lorry bearing No.AP-24-X-3177,R/o.H.No.10-57,Patacoat,Kondangal mandal,Vikarabad District.
2) Hameed Hameed,S/o.Abdul Razzak,aged about not known but major,Occ:Owner of Lorry bearing No.AP-24-X-3177,R/o.H.No.10-57,Arya Nagar,Kodangal,Kodangal mandal,Vikarabad Dist.

Take notice of the fact that in the above O.P filed for compensation U/s. 166 M.V.Act,1988 against both of you and another and it is posted on 15-12-2023 for your appearance in person or through an Advocate,in case you have failed to appear before this Hon"ble court on 15-12-2023 at 10.30 AM,the case will be decided as exparte against both of you.

//By order of the court//
A.HARI CHANDRA REDDI
Advocate,
Magabubnagar.
Cell:9603361999

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT : HAYATHNAGAR
O.S.No. 31 OF 2021

BETWEEN:-
V.Narsimha Reddy & others .....Plaintiffs
And
Mohammed Osman Ali. & Others .....Defendants

To,
Defendant No: 2.
Palla Satyanarayana Goud,
S/o.P.Mysaiah
Aged: 52 years, Occ:Business,
R/o.H.No.S4, B-543; NGOs Colon,
Vanasthalipuram, Hyderabad.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court, I am issuing this Publication in news paper to the Defendant No:2, Palla Satyanarayana Goud, in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **21-12-2023** at 10.30A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s. P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1,
Aalakapuri Colony, HYDERABAD
Cell: 9848944637

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: HAYATHNAGAR
O.S. No. 840 of 2023

BETWEEN:-
Yella Joseph Jaya Prasad & Others .....Plaintiffs
AND
1. All Concerned
2.The Tahasildar
Abdullapurmett Mandal ......Defendants

NOTICE

Please take notice that above named Plaintiffs have filed the above Suit to declare the Plaintiffs as legal heirs-cum-successors of Late. Smt. Yella Padma Prasad W/o. Y. Joseph Jaya Prasad in respect of immovable property in the Schedule below. Anybody who has objection/Claim in the above case can appear in the Court either in person or through the duly instructed Counsel to answer all the material questions on **11.01.2024** at 10.30 AM and are directed to produce the documents upon in support of their defence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of property bearing Plot Nos. 41 & 42, admeasuring 600.00 Sq. Yards or 501.6 Sq. Mtrs., in Survey Nos. 89 (P) & 90 (P), situated at Thurkayamjal (V), Abdullapurmett (M) (Erst while Hayathnagar Taluk), Ranga Reddy (D) and bounded by:
NORTH : 25 'Wide Road
SOUTH : Part of Sy. Nos. 89 & 90 (Others land)
EAST : Plot No. 40
WEST : Plot No. 43

Take Notice that in case no objections are received on the said date, the case will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
M/s. GVS Ganesh &
A. Bharath Kumar Reddy,
Advocates
H.No. 10-2-7/A, Flat No. 202,
Kedar Abode, A-C Guards,
Hyderabad - 500 004
Ph: 9959391029

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO: 173 OF 2023

BETWEEN:
M/s.LAXMI VASAVI CHIT FUNDS PRIVATE LIMITED., SHADNAGAR a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 2-177, Padmavathi Colony, Shadnagar, Ranga Reddy District., Telangana State-50509216., rep by its Authorised Signatory.

.....DISPUTANT
VERSUS

1.G.T.Santhosh, S/o.Narayana, aged 43 years,R/o.H.No.8-122, Shiva Hanuman Colony. Railway Gate, Keshampet Road, Shad nagar, Ranga Reddy District-509216.
2.G.T.Shamala, W/o.G.T.Santhosh, aged 40 years, R/o.H.No.8-122, Shiva Hanuman Colony. Railway Gate, Keshampet Road, Shad nagar, Ranga Reddy District-509216.
3.Kumar Bhairmoni, S/o.Jangaiah, aged 37 years, R/o.H.No.1-82, Kammadanam Villege, Farooqnagar Mandal, Ranga Reddy District-509216.

.....OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.15,91,100-00** the same is posted to Date: **19-12-2023** for your appearance before the office of **DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY : RANGA REDDY DIST, at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
(2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B. NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE.NO: 174 OF 2023

BETWEEN:
M/s.LAXMI VASAVI CHIT FUNDS PRIVATE LIMITED., SHADNAGAR a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No.2-177, Padmavathi Colony, Shadnagar, Ranga Reddy District., Telangana State-50509216., rep by its Authorised Signstory.

.....DISPUTANT
VERSUS

1.G.T.Santhosh, S/o.Narayana, aged 43 years, R/o.H.No.8-122, Shiva Hanuman Colony, Railway Gate, Keshampet Road, Shadnagar, Ranga Reddy District-509216.
2.G.T.Shamala, W/o.G.T.Santhosh aged 40 years, R/o.H.No.8-122, Shiva Hanuman Colony, Railway Gate, Keshampet Road, Shadnagar, Ranga Reddy District-509216.
3.Chandra Mohan Gopulapuram Telugu, S/o.G.T.Erranna, aged 50 years,R/o.H.No.7-34, Near Railway Gate, Keshampet Road, Shadnagar, Ranga Reddy District-509216., Occ: Business, M/s.SSM Construction & Planners., Keshampet Road, Shadnagar, Ranga Reddy District- 509216.

.....OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 15,91,100-00** the same is posted to Date: **19-12-2023** for your appearance before the office of **DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
(2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B. NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE HON'BLE ADDITONAL JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MEGISTRAR, RANGA REDDY DISTRICT; AT: HAYATHNAGAR
O.S.NO. 899 OF 2023

Between:-
1. SRI GODALA DAMODAR REDDY, S/O G.NARAYANA REDDY Age: 52 years, Occ: Business and Agriculture, (Aadhar No. 2186 5147 1706)
2. GODALA ANIRUDH REDDY, S/O GODALA DAMODAR REDDY, Age: 26 years, Occ: Student, (Aadhar NO. 9512 2443 8564).
3. GODALA VIJVAL REDDY, S/o GODALA DAMODAR REDDY, Age: 22 years, Occ: Student, (Aadhar NO. 5584 9762 6005),
All are resident of House NO.10-4-88/2/2, Dharmapuri Colony, Lingojiguda, Saroornagar Mandal, Ranga Reddy District. .....Plaintiffs
And
1. All concerned.
2. TAHSILDHAR, ABDULLAPURMET MANDAL REVENUE OFFICE, Abdullapurmet village and Mandal, Ranga Reddy District, Telangana state. .....Defendants

NOTICE TO CONCEREND PEROSNS

Whereas the plaintiffs have filed the above suit for Declaration of legal heirs of LATE SMT MANYAM HYMAVATHI @ GODALA HYMAVATHI, W/O GODALA DAMODAR REDDY (Aadhar NO. 6158-62653931) in respect of suit schedule of property If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court on **28-12-2023 at 10.30 am** either in person or pleader, otherwise the suit will be determined in exparte.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of the Plot NO.164, admeasuring 183 Sq.yards or equivalent 153.01 Sq.Meters in Survey NO. 146/ అ, ఇ 147/ఆ, ఇ, ఈ, 148/ఆ, ఇ, ఈ, 149/అ, ఆ, ఇ, 150/2 అ, ఆ, ఇ, 151/అ, ఇ, 151/అ/2, 158/అ, ఆ2, ఆ1, ఆ3, 158/అ/3 and 159/అ, ఆ, ఇ, ఈ, ఉ situated at INJAPUR VILLAGE AND GRAMPANCHAYATHI, Abdulla-purmet Mandal (Old Hayathnagar Mandal), Ranga Reddy District, Telangana state bounded by:- **North** : Plot NO. 165, **South** : Plot No. 163, **East** : Plot NO. 172, **West** : 30' wide Road.

(order of the court)
Samudrala Srinivasa Rao,
Advocate
Counsel for the Plaintiffs
#2-127, 301, 3rd Floor,
Badam Complex, Chaitanyapun,
Dilsukhnagar, Hyderabad-500 060.
Mob: 9347043986
Email:samudrala06101965@gmail.com

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | డిసెంబర్ 03 2023 | www.navatelangana.com

గెలుపు ఎవరిని వరించేనో..?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత

నవతెలంగాణ-మంచాల

మూడు రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నేడు జరగనుంది. గెలుపు కారును వరిస్తుందా, హస్తంను వరిస్తుందా అని బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ్కఠ నెలకొంది. సీపీఐ(ఎం), బీజేపీలు మూడో స్థానానికి పరిమితమయ్యే అవకాశం ఉంది. గెలుపు మాదేనని బీఆర్ఎస్ శ్రేణులు, గెలుపు మాదేనని కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేసుకుంటున్నాయి. కానీ ఎవరి భయం వారికే ఉంది. ముఖ్యంగా అభివృద్ధి ,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆశలు పట్టుకుంటే, ప్రభుత్వ వ్యతిరేకతపై, గతంలో ఓడిపోయిన సాను భుతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆశలు పెట్టుకున్నారు. అయితే ప్రచారంలో మత్రం బీఆర్ఎస్ శ్రేణులు ముందున్నారు.

చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ఏర్పాట్లు పూర్తి





- చేవెళ్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సాయిరాం

నవతెలంగాణ- చేవెళ్ల

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఫలితాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చేవెళ్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలి పారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబ్‌పేట్ తదితర మండలాల్లో కలిపి మొత్తం 298 పోలింగ్ బూత్‌లు ఉన్నట్టు తెలిపారు. అయితే రాజేందర్ మండలంలోని లార్డ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటల నుంచి కొనసాగుతుందన్నారు. 298 పోలింగ్ బూత్లకు గాను 14 టెబుళ్లకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగానే బ్యాలేట్ పేపర్ ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. 14 టేబుళ్లకు గాను వీవీ ప్యాట్లను మొత్తం ఒక్కచోట చేర్చి అందులోంచి ఒక్కటి లాట్రీతీసి అందులో ఉన్న ఓటర్ స్లీప్లను లెక్కించడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఈవీఎం లెక్కించేందుకు కనీసం 10 నిమిషాల సమయం పడుతుందని అన్నారు. మధ్యాహ్నం వరకు ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందని అన్నారు. నోట ఓట్ల ను సైతం లెక్కింపు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి అభ్యర్థితో కలిపి 20 మంది ఏజేంట్ పాస్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఓట్లు లెక్కింపు సజావుగా జరిగేలా పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

ఎక్కడ చూసినా ఉత్కంఠ..

ఎవరిలో చూసినా ఎన్నికల ఫలితాలు చలి జ్వరం.. నేడు ఏం జరగబోతుంది..? అన్నదే మాట్లాడుతోంది ప్రతి స్వరం.. ఈ ఒక్క అంశంపైనే రోజంతా అసెంబ్లీ గరం గరం.. ప్రతి నోటా వినిపించేది ఒకే ఒక్క మాట.. కౌన్ బనేగా చేవెళ్లకా అసెంబ్లీ బాద్ షా..? ఉత్కంఠ భరితమైన పోరు తర్వాత, ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అభ్యర్థుల భవి ష్యత్ తేలనున్న తరుణంలో పార్టీ జయాపజాయాలను, ఆయా పార్టీ లలో అంతర్మ మదనాన్ని ఒక్కసారి అంచనా వేసినట్లయితే.

చేవెళ్ల అసెంబ్లీలో ఓటింగ్ ఇలా....

చేవెళ్ల అసెంబ్లీ తన ఓటు హక్కును స్పష్టతను కనబరిచింది. చేవెళ్ల నియోజకవర్గంలోని 5 మండ లాలలో కలిపి 74.18 శాతం పోలింగ్ నమోద యింది. మొత్తం నియోజకవర్గంలో 2,62,005 ఓట్లు ఉండగా 1,93, 408 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషుల్లో 99,186 మంది, మహిళల్లో 94,222 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా నియోజకవర్గంలో నలుగురు ట్రాన్స్‌జెండర్స్ ఉండగా ఒక్కరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు.

శంకర్ పల్లిలో 72.95శాతం, నవాబుపేట్ మండలంలో 73.88శాతం, మోయినాబాద్ మండ లంలో 75.81, షాబాద్ మండలంలో 72.13శాతం, చేవెళ్ల మండలంలో 74.13 శాతం, శాతం ఓటింగ్ నమోదయింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఓటింగ్ శాతం తక్కువే. గత 2014 ఎన్నికల్లో 79.13శాతం, 2018 లో 78.79 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటింగ్ శాతం తక్కువే అయినా మొత్తంగా పోలిస్తే అధికమే.2023 అసెంబ్లీ ఎన్నికలలో యువత, మహిళలు, కొత్త ఓటర్లు ఆసక్తిగా ఓటు వేసేందుకు ముందుకు రావడం విశేషం.

నేడు చేవెళ్ల గడ్డపై గెలుపేవరిదో..

- అభ్యర్థుల్లో ఉత్కంఠ
- గెలుపు పై ఎవ్వరి ధీమా వారిదే..







నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల గడ్డపై రారాజు ఎవరనేది తేలనున్నది నేడు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలు పట్టం కట్టేది ఎవరికి అనేది నేడు తెలనుంది. చేవెళ్లలో త్రిముఖ పోటీ ఉండటంతో ప్రజలందరూ ఎవరు పక్కన నిలబడ్డారు అనేది ఎవరికి వారు లెక్కలు వేసుకుంటూ మేము గెలుస్తామంటే మేము గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యలో పోటీ ఉండవచ్చని అంచనా. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుతం ఎమ్మెల్యే కాలే యాదయ్య పదేండ్లు చేవెళ్ల గడ్డను పరి పాలిస్తున్నాడు. ఈయనకు చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్, నవపేట్ మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఉన్నారు. దీంతో అభివృద్ధిని చూసి ఓటేయాలంటూ ప్రజల వద్దకు వెళ్లాడు. దానికి తోడు ప్రభుత్వం కూడా అండగా ఉండటంతో పదేండ్లుగా చూసిన ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది. మార్పు కావాలని చాలామంది కోరుకుంటున్నట్టు సమాచారం. అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేను కూడా నిలదీసిన ఘటనలు కూడా నెలకొన్నాయి. దీంతో బీఆర్ఎస్ నాయకుల కార్యకర్తల్లో కొంత గందరగోళం నెలకొంది. మరో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బీఆర్ఎస్‌లో టికెట్ ఆశించి బంగపడి బీజేపీ పార్టీలోకి వెళ్లి, చేవెళ్ల టికెట్ సంపాదించుకున్నాడు. దీంతో ఆయన బీజేపీ తరపున చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డాడు. తనకున్న క్యాడర్‌తో పాటు బీజేపీ ఓట్లు కూడా తమకే పడతా యంటూ ఐదు మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేశాడు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి చెప్పడం జరి గింది. కేఎస్ రత్నం కూడా అక్కడక్కడా ఓట్లు రాబట్టు కోవడం జరిగింది. మరో కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్ ఐదు మండలాల్లో సుడిగాల్లో చుట్టేసి కాంగ్రెస్ ప్రచారం చేసిన మేనిఫెస్టో తీసుకుని ప్రజల్లోకి వెళ్లాడు. కాంగ్రెస్‌కు అన్ని మండలాల్లో ఓటు బ్యాంకు ఉంది. కానీ లీడర్ లేకపోవడం వల్ల ప్రజలు నిశ్శబ్దంగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుండడంతో ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సమాచారం. ఈ ఆరు గ్యారెంటీ కార్డు పథకాలు కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే పథకాలను తీసుకొచ్చి ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పదేండ్లు ఓట్లు వేసి గెలిపించారు. కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకొంటూ మార్పు రావాలని కోరారు. ప్రభుత్వంపై వ్యతిరేకతున్న ఓటర్లను ఆకట్టుకున్నారా లేదా విషయం డిసెంబర్ మూడో తేదీన తెలుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో మేం గెలుస్తామంటే మేం గెలుస్తామంటూ లెక్కలు వేసుకుంటూ ధీమాలు వ్యక్తం చేసుకుంటున్నారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారా... మార్పు కోసం కాంగ్రెస కాంగ్రెస్‌ను గెలిపిస్తారా వేచి చూద్దాం. చేవెళ్ల నియోజకవర్గంలో గతం కంటే ఈసారి ఓటింగ్ శాతం తగ్గిపోయింది. 2018లో 78 శాతం ఉండగా ఈసారి 2023లో 73శాతం ఓటింగ్ జరిగింది. అంటే 5 శాతం పోటీ శాతం తగ్గిపోయింది. చేవెళ్లలో 74.13 శాతం కాగా శంకర్పల్లిలో 74.27 శాతం కాగా, షాబాద్‌లో 72.13 మొయినాబాద్‌లో 75.81 శాతం, నవపేట్‌లో 73.8శాతం ప్రజలు తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం రెండు లక్షల 62వేల ఓట్ల గాను 1,93,408 ఓట్లు, ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
ఆదివారం | డిసెంబర్ 03 2023 | www.navatelangana.com

మాజీ ఎంపీపీ మృతి



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రం దాస్య నాయక్ తండాకు చెందిన మాజీ ఎంపీపీ మంగ్యా నాయక్ శనివారం మృతి చెందాడు. స్థానిక నాయకులు ఆయన మృదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి చేశారని ఆయన మృతి మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఫలితాలు



- మార్కెట్ కమిటీ గోదాంలో కౌంటింగ్ సెంటర్
- కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి
- మరికొన్ని గంటల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



నవతెలంగాణ-పరిగి

వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించిన ఫలితాలు మరికొన్ని గంటల్లో విడుదల కానున్నాయి. జిల్లాలో ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య గట్టి పోటీ నెలకొన్నది. హెూరాహెూరీగా సాగిన ఈ పోటీలో ఎవరు గెలుస్తారనేది నేడు తేలనుంది. రెండు రోజులుగా ఫలితాలపై నెలకొన్న ఉత్కంఠతకు నేడు తెర పడనుంది. వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, కొడంగల్, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను పరిగి పట్టణం మార్కెట్ యార్డులోని మార్కెట్ కమిటీ గోదాంలో ఏర్పాటు చేశారు. ఎందుకుగాను అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. ఆదివారం ఉదయం 8 గంటల కల్లా కౌంటింగ్ ప్రారంభం కానుంది. మొదటగా పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఈవీఎంల లెక్కింపు కొనసాగనుంది.

అన్ని ఏర్పాట్లూ పూర్తి

జిల్లాలోని 4 నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిగి మార్కెట్ యార్డ్‌లోని మార్కెట్ కమిటీ గోదాంలో అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. పోటీలో నిలబడ్డ ఎమ్మెల్యే అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది తప్ప ఎవరూ లోపటికి రాకుండా బారికేట్లను ఏర్పాటు చేశారు. పాత్రికేయుల కోసం మీడియా పాయింట్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా వ్యాప్తంగా

వికారాబాద్ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 61 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. జిల్లాలో 1,133 బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో మొత్తం 9,60,376 మంది ఓటర్లకుగాను 7,46,123 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని ఒక నియోజకవర్గానికి ఒక రౌండ్‌కు 14 టేబుల్ల చొప్పున 4 నియోజకవర్గాలకు 85 రౌండ్లలో ఫలితాలు వెలబడునున్నాయి.

పరిగిలో..

పరిగి నియోజకవర్గంలో మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. రామ్మోహన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. నియోజకవర్గంలో 2,59, 422 మంది ఓటర్లు ఉన్నారు. 305 పోలింగ్ బూత్‌లో 1,98,548 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,920 ఓటు పోలయ్యాయి. మొత్తం 2,01,468 ఓట్లు పోలయ్యాయి 77,66శాతం ఓటింగ్ నమోదయింది. ఒక రౌండ్‌కు 14 టేబుల్ల చొప్పున, 305 పోలింగ్ బూతులకు 22 రౌండ్లలో లెక్కింపు జరగనుంది. పోస్టల్ బ్యాలెట్ ఒక రౌండ్‌తో కలిపి మొత్తం 23 రౌండ్లలో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

కొడంగల్‌లో..

కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 13 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. కొడంగల్ నియోజకవర్గంలో 2,36,625 మంది ఓటర్లు ఉన్నారు. 1,93,940 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,165 మంది ఓటు వేయగా మొత్తం 1,95,105 ఓట్లు పోలయ్యాయి, 82.45 శాతం ఓటింగ్ నమోదయింది. 275 పోలింగ్ బూతుల గాను 14 టేబుల్ల చొప్పున 21 రౌండ్లలో ఫలితాలు వెలవడున్నాయి.

వికారాబాద్‌లో..

వికారాబాద్ అసెంబ్లీబరిలో 12 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్, బీఆంఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ మధ్య పోటీ నెలకొంది. వికారాబాద్ నియోజకవర్గంలో 2,28, 253 మంది ఓటర్లు ఉన్నారు. 1,72,486 మంది, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,810 మంది మొత్తం 1,74,296 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 76.36 శాతం పోలింగ్ నమోదయింది. 284 బూతులగాను రౌండ్‌కు 14 టేబుల్‌ల చొప్పున 21 రౌండ్‌ల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది.

తాండూర్‌లో..

తాండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో ఉన్నారు. అందులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి మధ్య గట్టి పోటీ నెలకొంది. నియోజకవర్గంలో మొత్తం 2,36, 076 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1, 73,754 మంది తమ హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,500 ఓట్లు పోలుకాగా మొత్తం 1,75,254 ఓట్లు పోలయ్యాయి 74.23 శాతం ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గంలో 269 బూతులకు గాను 14 టేబుల్ల చొప్పున 20 రౌండ్లలో ఫలితాలు వెలవడున్నాయి.





లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్కింపునకు సర్వం సిద్ధం

- రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్ శాసనసభ ఎన్నిక ఓట్ల లెక్కిపు
- పోలీసుల నిఘాలో లార్డ్స్ కాలేజీ ప్రాంతం

నవతెలంగాణ-గండిపేట్

నేడు ఓట్ల లెక్కింపునకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం బండ్లగూడ కార్పొరేషన్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్కింపు ఏర్పాటుకు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఎన్నికల అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజక వర్గాల అభ్యర్థులకు సంబంధించిన ఓట్లను లెక్కించనున్నారు. ఉదయం 8 గంటల 30 నిమిషాలకు లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు చెప్పారు. లెక్కింపు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌తో పాటు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపు మరో కొన్ని గంటల్లో ప్రారంభం కావడంతో గెలుపు, ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. విజయంపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతో పాటు బీఎస్పీ అభ్యర్థి సైతం రేసులో ఉన్నారు. అభ్యర్థులతో పాటు పార్టీల నాయకులు గెలుపు ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. రాజేంద్రనగర్‌లో త్రిముఖ పోటీ ఉండటంతో ఎవరు బయట పడతారో అన్న చర్చా జోరుగా సాగుతుంది. హిమాయత్‌సాగర్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఓట్ల లెక్కింపు రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థుల ఓట్లను లెక్కించేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగు నీటితో పాటు విద్యుత్ వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు, కౌంటింగ్ టెబుల్స్, ఇతర వసతులను ఏర్పాటుపై ఎన్నికల అధికారులు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండ అన్ని ఏర్పాట్లు చేశారు. లెక్కింపు కేంద్రాల వద్ద అదనపు భద్రతతో పాటు స్ట్రాంగ్ రూములు, సీసీ కెమెరాలు నిరంతర పర్యవేక్షణ ప్రక్రియను చేసేందుకు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లను రాకపోకల కోసం వేర్వురు మార్గాలను ఏర్పాటు చేశారు. ఓట్ల లేక్కింపు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకంటున్నట్టు రాజేంద్రనగర్ ఎన్నికల అధికారులు తెలిపారు.











పాల బిల్లులు రాక రైతులకు ఇబ్బందులు

- పాల ఉత్పత్తి నిర్వాహకులు శివశంకర్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారులకు నెల రోజులు అవుతున్న పాల బిల్లులు రాక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శివశంకర్, చందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదా రులకు 15 రోజులకు ఒకసారి బిల్లులు అందవలసి ఉండగా నెల రోజులవుతున్న ఇప్పటివరకు బిల్లులు అంద లేదన్నారు. రైతులకు 3 లక్షల వరకు బిల్లులు అందవలసి ఉందని తెలిపారు. రోజు కష్టించి పాలు పోసే రైతులకు కుటుంబ పోషణ భారంగా మారు తుందని, విజయ డెయిరీకీ పాల ఉత్పత్తి తగ్గే అవకాశం ఏర్పడుతుందనీ తెలిపారు. ఇప్పటికైనా సమయంతో అధికారులు స్పందించి రైతులకు సకా లంలో బిల్లులు అందే విధంగా చూడాలని కోరారు.

నేడు తేలనున్న ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం

- వికారాబాద్‌లో గెలుపు మాదే
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ధీమా
- అంచనాలను తలకిందులు చేయనున్న ఓటర్లు

నవతెలంగాణ-మర్పల్లి

హెూరాహెూరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన ఆయా పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థుల భవి తవ్యం నేడు కొన్ని గంటల్లో తేలనుంది. వికారాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండు నెలలుగా వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గం లోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో గెలుపు మాది అంటే మాదే అని అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థు లు నాయకులు హెూరాహెూరీగా ప్రచారం నిర్వహిం చారు. అభ్యర్థుల గెలుపు కోసం ఒక పార్టీ వారిని మరో పార్టీకి చెందిన నాయకులను కార్యకర్తలను పోటీలు పడి తమ పార్టీలోకి చేర్చుకొని బలగాన్ని పెంచుకొని గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయా పార్టీల అభ్యర్థులు,నాయకులు ప్రజా సమస్యలను, గ్రామాల అభివృద్ధిని, ప్రజా అవసరాలను, విద్య, వైద్య సమస్యలను, రవాణా సౌకర్యాలు వంటి తదితర ప్రధాన సమస్యలను గాలికి వదిలి ఓటర్లను ఆకట్టుకునే విధంగానే ఆయా పార్టీలు ప్రచారాన్ని కొనసాగించారనే ఆరోపణలున్నాయి. స్థానిక నాయ కులు కూడా స్థానిక సమస్యలను ప్రధానంగా ప్రస్తావ నలో మరిచి గెలుపే లక్ష్యంగా హెూరాహెూరీ ప్రచా రం నిర్వహించారు. నవంబర్ 30న పోలింగ్ ముగిసినప్పటినుండి ఓటర్ల నాడి అర్థం కాక గెలుపు మాది అంటే మాది అని నమ్మ బలుకుతూ మేకపోతు గాంభీ ర్యం దర్శిస్తున్నారు. ఆదివారం ఉదయం కొన్ని గంట ల్లో ఆయా పార్టీల అభ్యర్థుల నాయకుల లెక్కల అంచనాలను తలకిందులు చేసే ప్రజా తీర్పును ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. ఎవరికీ అర్థం కాని మునుపెప్పుడు జరుగని విధంగా ఈ ఎన్నికల ఫలితా లు ఉంటాయని పలువురు అంటున్నారు.

జువైనల్ జస్టిస్ట్ బోర్డు శిక్షణ ఇచ్చేందుకు ఎంపికైన వాసుగౌడ్

నవతెలంగాణ-తాండూర్ రూరల్



ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరగనున్న జువైనల్ జస్టిస్ బోర్డు శిక్షణా ఇచ్చేందుకు వికారాబాద్ జిల్లా బోర్డు మెంబర్ వాసు గౌడ్ ఎంపికైనట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీకి శిక్షణా తరగతులు ఇచ్చేందుకు తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. శిక్షణా తరగతుల్లో మిషన్ వస్తల్యా ఉద్దేశాలను వాటి అమలు విధానంపై ఆరోగ్యం విద్య పై శ్రద్ధ చూపించే అంశాలపైన చిన్నపిల్లలకు క్లుప్తంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీసీడీ సంస్థ మరింత బలపేతమయ్యేలా కృషి చేస్తామన్నారు.



దోమ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చింతకింది దస్తయ్య కూతురి పుట్టినరోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.రామచంద్ర రెడ్డి, ఆర్ గోవర్ధన్ రెడ్డి, జన్మల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్ట్ బోయిన్ చెన్నయ్య, దాసరగుట్ట శ్రీను తుప్పల రాము, దోమ దాసయ్య, అంజి రావణ్, పోతిరెడ్డిపల్లి శీను, వెంకటయ్య చెన్నప్ప, అర్జున్, ఎల్లయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దోమ

ఫలితాలపై సర్వత్ర ఉత్కంఠ !

- గెలుపుపై ఇరుపార్టీల ధీమా
- గెలవాలంటే 95 వేలు దాటాల్సిందే
- ఉత్కంఠకు మరికొన్ని గంటల్లో తెర
- అభ్యర్థుల్లో టెన్షన్ రేపుతున్న ఎగ్జిట్ పోల్స్, సర్వేలు

నవతెలంగాణ-పరిగి

నవంబర్ 30వ తేదీ గురువారం పోలింగ్ ముగియడంతో నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారనే విషయంపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. నియోజకవర్గంలో 15 మంది పోటీలో ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ బరిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ నెలకొన్నది. ఇరు పార్టీ అభ్యర్థులు నువ్వా నేనా అనే విధంగా ప్రచారం చేశారు. పరిగి నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని కసితో ఇద్దరు అభ్యర్థుల సర్వశక్తులు ఒడ్డారు. దాని ఫలితంగానే నియోజకవర్గంలో ఓటర్లు అత్యధికంగా పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కంటే అధికంగా ఓటింగ్ నమోదైంది. దీనితో అభ్యర్థుల్లో అలజడి మొదలైంది. ఓట్లు ఎవరికి పడ్డాయని నాయకులు కార్యకర్తలతో అంచనా వేసినప్పటికీ, ఓటర్ల నాడీ ఎవరికీ అంతు చిక్కడం లేదు. పైకి మాత్రం ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ లోలోపల మధనపడుతున్నారు. ఒకవైపు ఎగ్జిట్ పోల్స్, సర్వే అంచనాలు ఉత్కంఠ రేపుతున్నాయి. మండల కేంద్రాల్లో గ్రామాల్లో ఎక్కడ ఏ ఇద్దరు కలిసినా ఫలితాలపై చర్చించుకుంటున్నారు. ఎవరు గెలుస్తారు ఎవరు ఓడిపోతారనే విషయంపై మాట్లాడుకుంటున్నారు. ఓటరు నాడీ అంతు చిక్కకపోవడంతో ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయంపై నాయకుల్లో కార్యకర్తల్లో ప్రజల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

అభ్యర్థుల్లో టెన్షన్

ఎన్నికల ఫలితాలకు మరికొన్ని గంటలు మిగిలి ఉండడంతో అభ్యర్థుల్లో నాయకుల్లో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. భారీ మెజార్టీతో గెలుస్తామని చెప్పుకుంటూనే ఓటరు నాడి తెలియక తలలు పట్టుకుంటున్నారు. నేడు వెలువడే ఫలితాల్లో ఏం జరగబోతుందోనని మల్లగుల్లాలు పడుతున్నారు. గంటలు గడుస్తున్న కొద్దీ అభ్యర్థులో ఇటు నాయకుల్లో క్షణం ఒక యుగంగా మారింది. తమ నాయకుడు గెలుస్తున్నాడని కార్యకర్తలు చెప్పుకుంటున్నప్పటికీ లోలోపల ఓటమి భయం వెంటాడుతుంది.

బీజేపీ వైపు అందరి చూపు

పరిగి నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి బీజేపీ భారీగా పుంజుకుంది. 2018 ఎన్నికల్లో బీజేపీకి 6,739 ఓట్లు వచ్చాయి. కానీ ఈసారి బీజేపీ ఇరు పార్టీలకు గట్టి పోటీని ఇచ్చింది. బీజేపీ ప్రభావం ఎక్కువగా ఉండడంతో ఎవరి ఓట్లు చీల్తాయని ఇరు పార్టీల అభ్యర్థులు మల్లగుల్లాలు పడుతున్నారు. బీజేపీ ఎంత స్థాయిలో తన ఓటు బ్యాంకును పెంచుకుంటుందో అదే స్థాయిలో ఇరు పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థి గెలుపు అవకాశాలు సన్నగిల్లుతాయని ఆలోచనలో పడ్డారు. దీనితో ఫలితాలపై మరింత ఉత్కంఠత పెరిగింది.

గెలవాలంటే 95 వేలు దాటవలసిందే

నియోజకవర్గంలో 77.66శాతం ఓటింగ్ నమోదు కావడంతో అభ్యర్థుల గెలుపు 'నల్లేరు మీద నడక'గా మారింది. ఓటింగ్ శాతం అధికంగా పెరగడంతో పెరిగిన ఓట్లు ఎవరికి పడ్డాయో తెలియక అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. ఎవరు గెలవాలన్న 95 వేల పైచిలుకు ఓట్లు సాధించవలసిందే. దీనిపై ఎవరి అంచనాలు వారికి ఉన్నప్పటికీ, నేడు వెలువడే ఫలితాల పైనే సర్వత్రా ఉత్కంఠ, ఆసక్తి నెలకొంది.

కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం









- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వ్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ అధికారులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పని చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో సూపర్వైజర్ల పాత్ర చాలా కీలకమని పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం 5 గంటల వరకే గుర్తింపు కార్డుతో సహా కౌంటింగ్ హాల్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌంటింగ్ పరిశీలకులు స్నేహ హిందూ రావు పాటిల్, సాధన పరిశీలకులు పి.ఆకాష్,రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, శ్రీనివాసరావు, విజయ కుమారిలతో పాటు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, డిఎస్ హెచ్ఓ చక్రపాణి, డివైఎస్ఓ హనుమంతరావు, డిటిడిఓ కోటాజి, పరిశ్రమ శాఖ అధికారి వినయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్ తదితరులు ఉన్నారు.

అధికారంలోకి మేమే రాబోతున్నాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

నవతెలంగాణ -తలకొండపల్లి

మండల పరిధిలోని సర్వేలు వాస్తవమని తెలంగాణలో అధికారంలోకి తమే రాబోతున్నామని కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'విపక్షాలు దుష్ట ప్రచారం చేసిన ప్రజా తీర్పు మా వైపు ఉంది. పోలింగ్ జరుగుతుండగానే అంచనాలు ఎలా సాధ్యం సర్వేలు ఆవాస్తవం అధికారంలోకి మేమే రాబోతున్నామని. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అట్రిక్స్ సాధించడం ఖాయం' అని బీఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ అన్నారు.



ఓటరు నిరాసక్తత

క్రమంగా తగ్గుతున్న పోలింగ్ శాతం





- పోలింగ్‌కు దూరంగా ఓటరు
- 2018లో 76.45 శాతం, 2023లో 74.93శాతం
- గతానికి రెండు శాతం తగ్గిన పోలింగ్
- ఎవరికి లబ్ది చేకూరుతుందోనని ప్రధాన పార్టీల విశ్లేషణ
- ఓటింగ్ సరళిపై స్పష్టమైన అంచనాకు రాని అభ్యర్థులు
- ఫలితమివ్వని ఓటర్ల చైతన్య కార్యక్రమాలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు గురువారం పోలింగ్ ముగిసింది. చిన్నచిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. అయితే ఈ ఓటింగ్‌తో ప్రధాన పార్టీలు గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈసారి అనూహ్యారీతిన ఓటర్లు పెరిగినప్పటికి పోలింగ్ విషయానికొచ్చే వరకు స్వల్పంగా తగ్గడంతో ఇది ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అంచనాలకు అందడం లేదు. గ్రామాల వారీగా కొందరు, మండలాల వారీగా మరికొందరు, పోలింగ్ సరళీని పరిశీలిస్తూ లాభనష్టాలపై విశ్లేషణలు చేస్తున్నారు. పోల్ మేనేజ్‌మెంట్‌పై పూర్తి అవగాహన కలిగిన తలలు పండిన రాజకీయ పరిశీలకులు అభ్యర్థుల తలరాతలు ఎలా మారాయో గుర్తించేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 2023 ఎన్నికల్లో 74.93 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం ఓటర్లు 3,27,583 మంది ఉండగా.. పోలైన ఓట్లు 2,45,459. కాగా, ఇందులో పురుషులు 1,23,968 మంది, మహిళలు 1,21,483 మంది, ఇతరులు 8మంది ఓటర్లు ఎన్నికల్లో ఓట్లు వేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రధాన ఘట్టం ముగియడంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గెలుపోటములపై ఆయా రాజకీయ పార్టీలు లెక్కలేసుకుంటున్నాయి. ప్రచారాలు, ఓటర్ల బుజ్జగింపులతో అలసిసొలసిన నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ఫలితాలపై చర్చల్లో మునినిగారు. గ్రామాలు, మున్సిపాలిటీలే కాకుండా, వార్డులవారీగా లెక్కలేస్తున్నారు. 2018 ఎన్నికలతో పోల్చితే 2023 ఎన్నికల్లో తగ్గింది. గత ఎన్నికల్లో 76.45 శాతం ఉండగా ఇప్పుడు 74.93 శాతం నమోదైంది. ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యే నువ్వా.. నేనా అన్నట్లు పోటీ నెలకొంది. సైలెంట్ ఓటింగే ప్రధాన పార్టీల అభ్యర్థుల భవితవ్యం తారుమారు చేయనుంది.

చైతన్యం నింపినా..

వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే ప్రస్తుతం ఓటర్లలో చైతన్యం నింపడానికి జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను కలెక్టర్ భారతిహెూలీకేరీ నేతృత్వంలో ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటుహక్కు పొందేందుకు అవకాశం కల్పిస్తూ కళాశాలల్లోనూ చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఓటరు నమోదు పెంచారు. ఆ క్రమంలోనే పోలింగ్ శాతం పెంచేందుకు ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ఓటర్లలో ఆసక్తి పెంచేందుకు 5మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళా పోలింగ్ కేంద్రాలు 5, వికలాంగులకు ఒకటి, యూత్‌కు మరోకటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇవికాక ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కావాల్సిన గ్రామాలు, పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు. కొత్తగా 80సంవత్సరాలు వయస్సు దాటిన వద్ధులు, వికలాంగులకు రెండ్రోజుల పాటు హెూం ఓటింగ్ చేపట్టారు. అంతే కాకుండా, పోస్టల్ బ్యాలెట్ కోసం పలుదఫాలుగా అవకాశం కల్పించారు. ఇన్ని చేసినా స్పష్టమైన కారణాలు కానరానప్పటికి పోలింగ్‌శాతం తగ్గడంతో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, పార్టీలు ఓటింగ్ సరళీపై స్పష్టమైన అంచనాకు రాలేకపోతున్నాయి.

లాభం నష్టాల అంచనాల్లో అభ్యర్థులు..

ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల సందర్భంగా క్రమంగా పెరుగుతూ వచ్చిన ఓటర్లలో పోలింగ్ శాతంతో తగ్గుతూ వచ్చింది. ఎవరికి లాభం జరిగింది? ఎవరికి నష్టం జరిగింది..! అంశాలపై ప్రధాన పార్టీల విశ్లేషకులకు అంచనాలు అందక తలలు పట్టుకుంటున్నారు. 2018లో 76.45 శాతం నమోదైంది. 2023లో 74.93శాతం ఓట్లు పోలయ్యాయి. అంటే 2 శాతం ఓటింగ్ తగ్గింది. ఈ గణాంకాలను విశ్లేషించుకుంటూ ప్రధాన రాజకీయ పార్టీల పరిశీలకులు అభ్యర్థుల జయాపజయాలపై మల్లగుల్లాలు పడుతున్నారు.



ప్రకాష్‌గౌడ్ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం

- రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌దే విజయం
- నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ గడ్డపై ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా తిరిగి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందనున్నారని నార్సింగి చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి తెలిపారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని కోరే బీఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తప్పుడు సర్వేలను ప్రజలు, కార్యకర్తలు నమ్మొద్దన్నారు. నేడు కౌటింగ్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం కానుందన్నారు. మూడో సారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ప్రకాష్‌గౌడ్ మరోసారి గెలవడం ఖాయమన్నారు. ఆయన ఎమ్మెల్యేగా నాల్గొసారి కావడం ఖాయ మన్నారు. గెలుపొందిన వెంటనే అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. దీంతో పాటు ఇప్పుడు ఆగిపోయిన పనులను పూర్తి చేస్తామన్నారు. ఇప్పుడు ఇచ్చిన సర్వేలను నమొద్దన్నారు.



నేడు వైన్ షాపులు బంద్ చేయాలి

- ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బదాయ నాద్ చౌహన్

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని శనివారం వెల్జల్, తలకొండపల్లి గ్రామంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న వైన్స్ షాపులు నేడు ఉదయం 6 గంటల నుండి వైన్స్ షాపులు బంద్ చేయనున్నట్టు ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బదాయ నాద్ చౌహన్ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అధికారుల ఆదేశాల మేరకు వైన్స్ షాపులు బంద్ చేస్తున్నట్టు తెలిపారు. ఆదేశాలను దిక్కరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవ్వరైనా ధిక్కరిస్తే 18004252523 లేదా 8712658742 లేదా 9000571671 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సర్వేలను నమ్మొద్దు

- ప్రకాష్ గౌడ్ విజయం ఖాయం
- మాజీ డైరెక్టర్ పర్వేద రాజు

నవతెలంగాణ-గండిపేట్



బోగసు ప్రచారం ఎగ్జిట్ పోల్స్‌ను ఏ మాత్రం నమ్మొద్దని తిరిగి ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా విజయం ఖాయమని నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పర్వేద రాజు అన్నారు. శనివారం ఆయన నార్సింగిలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిత్యం అందుబాటులో ఉన్న ప్రకాష్ గౌడ్ గెలుపును ఎవరు అపలేరన్నారు. ఈ సారి ముచ్చటగా నాలుగో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపు ఖాయ మన్నారు. సీఎం కేసీఆర్ సర్కారు హయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో రాజేంద్రనగర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే బీఆర్ఎస్ పార్టీ తప్పకుండ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు ఎగ్జిట్ పోల్స్‌తో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమొద్దన్నారు.



స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పదోతరగతి వరకు తమతో కలిసి చదువుకుని ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన మల్లేష్ కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన చెవిటి మల్లేష్ గత కొన్ని రోజుల క్రితం ట్రాక్టర్ కింద పడి చెవిటి మల్లేష్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (1995-1996) బ్యాచ్ విద్యార్థులు చెవిటి మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.20వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. స్నేహితుని కుటుంబానికి అన్నివిధలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సత్యం, శివయ్య, మహేశ్వర్, వెంకటేష్, రామయ్య, నరేష్ రెడ్డి, సంధ్యారాణి , జ్యోతి, స్వప్న, నిర్మల, బాలరాజ్, రాజు, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఉప్పల ట్రస్టు ద్వారా ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



ఆపదలో ఉన్న ఆ నిరుపేద కుటుంబానికి నా వంతుగా సహాయం ఉంటుందని రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వడ్డెర జంగయ్య అనే వ్యక్తికి గత నాలుగు సంవత్సరాల క్రితం తలకొండపల్లి నుండి ఆమనగల్ రహదారిలో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయి కాలు నడవడానికే రాకపోవడంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మూడు చక్రాల బండికి వడ్డెర జంగయ్య ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిబాబు, రఘువీర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంకర రోడ్డు కాదు..కలెక్టరేట్ రోడ్డు

ఇది కంకర రోడ్డు అనుకుంటే పొరప డినట్లే.. ఇది కలెక్టరేట్ రోడ్డు. వేలాది వాహ నాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. కానీ కంకరతోనే దర్శనమిస్తుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని మట్టి రోడ్డును తలపిస్తోంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన బీటీరోడ్డు పూర్తిగా కంపరరోడ్డుగా మారిపో యింది. దీన్ని పట్టించుకునే వారే కరువయ్యారు. నిత్యం మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ సైతం ఈ మార్గంలోనే పయనిస్తారు. అయినా చర్యలు శూన్యం. ప్రాణాలు పోయినా పరవాలేదన్నట్లుగా అధికార యంత్రాంగం దుస్థితి నెలకొంది.ఆ రోడ్డుపై ఒక లుక్కేదాం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి





రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఏర్పాటైన జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లాలంటే ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగించాల్సిందే. గత నాలుగు మాసాలుగా ప్రమాదాల కోర్చి ప్రయాణం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కలెక్టరేట్ జంక్షన్ నుంచి కలెక్టర్ కార్యాలయానికి సుమారు కిలోమీటర్ దూరం నరక ప్రయాణం సాగించాల్సి ఉంది. అయితే కలెక్టరేట్ సమీపంలో నిర్మితమవుతున్న పాక్స్ కాన్ కంపెనీకి నిర్మాణం సాగుతోంది. ఆ సంస్థ నిర్మాణం కోసం సమీపంలోని పలు క్రషర్ల ద్వారా నిత్యం వందలాది కంకర టిప్పర్లు కంకరను తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే వాహనాల ద్వారా ఎగిరి పడుతున్న కంకర రాళ్లతో పూర్తిగా కలెక్టరేట్ రోడ్డును కమేసింది. కోట్లాది రూపాయలు వెచ్చించ నిర్మించిన బీటీ రోడ్డుపై కంకర పరుచుకోవడంతో బీటీ రోడ్డు కాదు.. ఇది కంకర రోడ్డే అని విమర్శిస్తున్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే మట్టి రోడ్డు సైతం బాగుంటుందని విమర్శిస్తున్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో పనిచేసే ఒక ప్రభుత్వ మహిళా ఉద్యోగి తన ద్విచక్ర వాహనంపై వెళు ఽడగా కంకర వల్ల స్కిడ్ అయి పడిపోయింది. తీవ్ర గాయాలతోనే విధులు నిర్వహించిందని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు మార్గంలో జిల్లా కలెక్టర్ మొదలుకొని మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టరేట్ ఉన్నతాధికారులు ప్రయాణం సాగిస్తున్న ఈ కంకర రోడ్డు దుస్థితి గురించి మాత్రం పట్టించుకోవడం లేదని దుయ్య బడుతున్నారు. చేసేది లేక నిత్యం ప్రాణ భయంతోనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సాధారణ వ్యక్తుల్లో, మరొకరు అయితే ఇప్పటికే వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే వారు. ఫైన్లు రాసే వారు. కానీ చైనాకు చెందిన పాక్స్ కాన్ కంపెనీకి తరలిస్తున్న కంకర వాహనాలను విచ్చల విడిగా ప్రధాన రోడ్డుపై కంకరను పరుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగానే కలెక్టరేట్ రోడ్డు కంకర రోడ్డును తలపిస్తోంది. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకు ంటున్నారు.

- కార్పొరేట్లు కారాబ్ చేసిన ఏం కాదట?
- కంకర రోడ్డును తలపిస్తున్న వైనం
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- తల పట్టుకుంటున్న కలెక్టరేట్ ఉద్యోగులు
- రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన వైనం



నేడు ఫలితాలు

- అసెంబ్లీ కౌంటింగ్‌కు వేళాయే
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- గెలుపునాదే.. మంత్రి నేనే
- గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారిదే
- అందరి అంచనాలకు నేడు తుది ఫలితం
- మధ్యాహ్నం వరకే తేలిపోనున్న భవితవ్యం
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

ఎవరి అంచనాలు వారివే.. గెలుపుపై ఎవరి ధీమా వారిదే. అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. గెలుపు నాదే.. మంత్రి వర్గంలో చోటునాకే అంటూ ప్రచార ఆర్భాటాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక అందరి అంచనాలకు నేడు మధ్యాహ్నం వరకే బ్రేక్ పడనుంది. నియోజకవర్గ ఓటర్లు ఎవరి పక్షమో తేలిపోనుంది. మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డికే అభయమిచ్చారా? మార్పును కోరుకున్నారా? నాలుగు పర్యాయాలు ఓటమిపాలైన మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆశీర్వదించారా? వామపక్షాలకు బలాన్నిచ్చారా? అనేది తేలిపోనుంది. కౌంటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

శాసనసభ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ ఆదివారం వీడనుంది. నెల రోజుల విస్తత ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం చేసుకున్న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను, అరగంట తర్వాత ఈవీఎంలలోని ఓట్లను లెక్కిస్తారు. ప్రతి నియోజక వర్గానికి 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్ ఏర్పాటు చేశారు. తొలుత ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. అరగంట తర్వాత ఎనిమిదిన్నరకు ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసా గుతుంది.

కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్

కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు. కేంద్రాల సమీపంలో ఎలాంటి ఊరేగింపులు చేయవద్దని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కర్రలు, జెండాలు, తుపాకులు వంటి ఆయుధాలతో సంచరించడం నిషేధమని.. పోలీసులు తెలిపారు. పాటలు పాడటం, స్పీకర్లు వినియోగించడం వంటివి చేయకూడదని హెచ్చరించారు. ప్లకార్డులు, ఇతర గుర్తులు, ఫొటోలు ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో టెంట్లు, షామియానాలు వేయకూడదని పేర్కొన్నారు. మైకుల ద్వారా ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. ఈ ఆంక్షలు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి.. సోమవారం ఉదయం 6 గంటలు వరకూ అమల్లో ఉంటాయని పోలీసులు వెల్లడించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు సీవీఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమును సీపీ చౌహాన్ సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు.



సీవీఆర్‌లోనే మూడు స్థానాల కౌంటింగ్

ఇబ్రహీంపట్నం సమీపంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోనే మూడు స్థానాల కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజక వర్గాల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 327,583 ఓటర్లున్నారు. వీరిలో 2,45,459 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 161,786 మందికిగాను 121483 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. పురుషులు 165,760 మంది ఓటర్లు ఉంటే, వీరిలో 123968 మంది ఓట్లువేశారు. ఇతరులు 37 మందికి కేవలం 8 మంది ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో 74.93శాతం పోలింగ్ నమోదైంది. అసెంబ్లీ ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. ఇక అందరూ తమకే ఓటర్లు మద్దతు ఇచ్చారని లెక్కలేసుకుంటున్నారు. గెలిస్తే మంత్రి వర్గంలో చోటు లభిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందరి అంచనాలను నేడు తుది ఫలితం రానుంది. మధ్యాహ్నం వరకే అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది.



